నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల, ఎంపీ రాఘురాంరెడ్డి

ఖమ్మం, డిసెంబర్ 22 : ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి ఖమ్మం 57వ డివిజన్ రమణగుట్టలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండీ రఫీదాబేగం, కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అండర్-17 బాలికల క్రికెట్ జట్టు ఎంపికలు

శిక్షణ క్యాంప్‌నకు ఎంపికైన మహిళా క్రికెటర్లు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 22 : ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-17 బాలికల క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు 42 మంది హాజరయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మందిని కోచింగ్ క్యాంప్‌కు ఎంపిక చేయడం గమనార్హం. జనవరిలో ఖమ్మంలో జరుగనున్న ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా జట్టును సిద్ధం చేస్తున్నారు. శిక్షణ అనంతరం తుది జట్టును ప్రకటించనున్నారు. ఎంపికలను ఎస్‌జీఎఫ్ సెక్రెటరీలు నరసింహమూర్తి, నరేష్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, సంపత్ పర్యవేక్షించారు.

శిక్షణ క్యాంప్‌నకు ఎంపికైన మహిళా క్రికెటర్లు వైష్ణవి, అనన్య, రూన్సీ, యశ్విని, యమున, నేహా, సాయి దీక్షిత్, హిమ వర్షిని, మాన్వి, గ్రీష్మ, వెన్నెల, శ్రీజ, రేవతి, శ్రీ హర్షిత, యశ్విని, మనస్వి, మేఘన, నిఖిత హెలెన్, గౌరీ మంజలి, తాజ్ అబ్షా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, డిసెంబర్ 22: వైరా నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ రూ.80లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ.. అని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసుకుంటూ వెళ్తున్నానని అన్నారు. శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణ, తెల్లారి చంద్రప్రకాష్, మంగీలాల్, స్వర్ణ నరేందర్, ఏదునూరి సీతారాములు, సూతకాని జైపాల్, దొడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, నర్వనేని అశోక్ పాల్గొన్నారు.

వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, డిసెంబర్ 22: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి వుండ్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందించారు. వైరాకు చెందిన మోదుగు రత్నకుమారి రాజేశ్వరికి కుట్టుమిషన్‌లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన అజీమ్‌కు ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, డాక్టర్ రవిచంద్ర, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, వుయ్యూరు రామకృష్ణ, మహాలక్ష్మి, రమేష్, వెంకటేశ్వరరావు, రాంగోపాల్, ఉపేంద్ర, నాగేశ్వరరావు, గద్దె నీరజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాట్యాచార్యుడు కుటుంబానికి ఆర్థిక సాయం

మధిర, డిసెంబర్ 22: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన మధిర పట్టణానికి చెందిన కలయిక వాకర్స్‌క్లబ్ సాంస్కృతిక విభాగం బాధ్యుడు, నాట్యాచార్యుడు కలవారి బ్రహ్మం కుటుంబానికి వాకర్స్‌క్లబ్ తరపున ఆదివారం రూ.30 వేలు ఆర్థికసాయం అందించారు. వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు వేమూరి సునీల్, ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసరావు, కోశాధికారి కాజా శ్రీనివాసరావు బ్రహ్మం సతీమణి పద్మకు నగదు అందజేశారు. నేరేళ్ల శ్రీనివాసరావు, అమరా నాగేశ్వరరావు, మామిడిశెట్టి రమేష్, కేశవరావు, నాగుబండి వంశీ, ఇరుకుళ్ల సురేష్, లక్ష్మీనారాయణ, నాగుల్ మీరా, చండ్యాల కోటేశ్వరరావు, తమ్మారపు శ్రీనివాసరావు, చిన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

ఎర్రుపాలెం : అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

ముదిగొండ : నిరసన తెలుపుతున్న నాయకులు

పెనుబల్లి : అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం శ్రేణులు

మధిర : నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

సత్తుపల్లి టౌన్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

బోనకల్లు : ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

రఘునాథపాలెం : నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నేతలు

మధిర, డిసెంబర్ 22: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మధిర తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుంచి కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు.

పెనుబల్లి, డిసెంబర్ 22: అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో ప్రస్తావించడం పట్ల సీపీఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ముదిగొండ, డిసెంబర్ 22: మండల కేంద్రంలో ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ పార్టీ నాయకుడు బట్టు పురుషోత్తం మాట్లాడుతూ.. కులమతాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్న వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎర్రుపాలెం, డిసెంబర్ 22: కాంగ్రెస్, సీపీఎం ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో అంబేద్కర్‌సెంటర్‌నందు అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర కేబినెట్ నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 22: భారత పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్‌షాకు కేంద్రహోంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం సత్తుపల్లిరూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గంగారం ప్రజాసంఘాల కార్యాలయం నుంచి రింగ్‌రోడ్డు సెంటర్ వరకు అమిత్‌షా దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు.

బోనకల్లు, డిసెంబర్ 22: అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాతంత్రవాదులు మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

రఘునాథపాలెం, డిసెంబర్ 22 : కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ(ఎం), కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేతలు మండిపడ్డారు. అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం రఘునాథపాలెం సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా ఆయా పార్టీల నేతలు ఎస్.నవీన్‌రెడ్డి, వాంక్‌డోత్ దీపక్‌నాయక్, ఆవుల మంగతాయి మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో గణిత దినోత్సవం

వైరా : గణిత దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుబల్లి : రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

వైరాటౌన్, డిసెంబర్ 22: పట్టణంలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల రామానుజన్ ప్రతిభను కొనియాడారు. కరస్పాండెంట్ భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ.. రామానుజన్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని, 15 ఏళ్ల వయస్సులోనే పెద్దపెద్ద ప్రొఫెసర్లకే సాధ్యంకాని అల్జీబ్రా, అనలైటికల్ జామెట్రి సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాలు లేకుండా కనుగొన్నారని అన్నారు. ప్రిన్సిపాల్ షాజీ మ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుబల్లి, డిసెంబర్ 22: మండలంలోని కుంచపర్తి ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ బాలుర పాఠశాలలో ఆదివారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.శ్రీనివాసరావు, జ్యోతి, ప్రసాద్, అజయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరావాలి

సదస్సులో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

కొణిజర్ల, డిసెంబర్ 22: ఎలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు రైతులు తరలిరావాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. రైతుసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్ల మండలంలోని చిన్నగోపతి గ్రామంలో రుణమాఫీపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. బోయినపల్లి శ్రీనివాసరావు, లింగాల చిన్నదానయ్య, బుర్రి గోపయ్య, బల్లమాల యోహాను, బండారు వీరభద్రం, బుర్రి కొండయ్య, బండారు ఆదినారాయణ, నరసింహారావు, బండారు మల్లయ్య, లింగాల బుజ్జి పాల్గొన్నారు.

వైరాటౌన్, డిసెంబర్ 22: ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు ధర్నా జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రాజేంద్ర, రాజేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఉమ్మడి జిల్లా ఉద్యోగుల సంఘం ఎన్నిక

ఖమ్మం వ్యవసాయం,డిసెంబర్ 22 : వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల నూతన సంఘం ఎన్నిక ఆదివారం ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్లో సాధారణ సమావేశంలో జరిగింది. సంఘం నూతన అధ్యక్షుడిగా మరోసారి తాడెపల్లి కిరణ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఆయనతో పాటు జనరల్ సెక్రటరీగా ఎండీ హిమాయిత్ ఉస్సేన్(కొత్తగూడెం)(బబ్లు), కోశాధికారిగా జగదీష్(కల్లూరు), గౌరవ అధ్యక్షుడిగా ఆర్.ప్రసాద్(ఖమ్మం), వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎన్.శ్రీనివాసరావు(ఇల్లెందు), పీక్లా(నేలకొండపల్లి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా వీ.నాగేశ్వరి(నేలకొండపల్లి), జాయింట్ సెక్రటరీ బీ.విజయకుమారి(వైరా) ఈసీ సభ్యులుగా అనూష(ఏన్కూర్), దినేష్(బూర్గంపాడు) రాజు(చర్ల) బాలజీ(మధిర), శోభ (భద్రాచలం), రాంబాబు(మద్దులపల్లి) విజయ్(ఖమ్మం), ఓబా(ఖమ్మం)లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోలీసుల పేరుతో బెదిరించిన వ్యక్తులపై కేసు

మామిళ్లగూడెం, డిసెంబర్ 22 : పోలీసుల పేరుతో ఓ టిప్పర్ డ్రైవర్‌ను బెదిరించిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఎన్‌టీఆర్ సర్కిల్ ప్రదేశంలో పోలీసుల పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతూ లారీ డైవర్‌పై దాడి చేసి తాళాలు గుంజుకున్న మాధవరావు, హర్ష, నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మణుగూరు నుంచి ఖమ్మం వచ్చిన ఇసుక లోడు ఉన్న టిప్పర్ అనుమతులతో ఇసుక తీసుకొచ్చి దానిని అన్‌లోడ్ చేసిన తరువాత తిరిగి వెళ్తుండగా సదరు వ్యక్తులు పోలీసులు లారీని ఆపమన్నారని బెదిరించి దాడులకు పాల్పడ్డారు. లారీడైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఐఐటీలో ర్యాంకు సాధించిన కౌశిక్‌కు అభినందన

కౌశిక్‌ను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకులు

మధిర, డిసెంబర్ 22: పీఆర్‌టీయూ అసోసియేషన్ అధ్యక్షుడు రేగళ్ల బ్రహ్మారెడ్డి కుమారుడు కౌశిక్ ఐఐటీలో ర్యాంకు సాధించడం పట్ల ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, బీఆర్ఎస్ నాయకులు అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మొండితోక జయాకర్, పట్టణ అధ్యక్షుడు పల్లపోతుల వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు రాఘవరావు తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కిరణ్‌కుమార్

ఖమ్మం, డిసెంబర్ 22 : ఖమ్మం నగరంలో ఈ నెల 31వ తేదీన టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించే ఈవెంట్స్ పోస్టర్‌ను బీఆర్ఎస్ యువ నాయకుడు మాటేటి కిరణ్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్‌లో నాన్ స్టాప్ మ్యూజిక్, ఫుడ్‌స్టాల్స్, ఫన్, ఎంటర్‌టైమెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మన్సెస్, లైవ్ దాండియా పెర్ఫార్మన్సెస్ తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వీయూకే ప్రొంక్స్ ఉపేందర్, సాయి కళ్యాణ్, నజీర్, ఖమ్మం అప్డేట్స్ పవన్, బలరాం, దీపక్, ప్రవీణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

న్యూఇరాలో మ్యాథ్స్‌డే వేడుకలు

గణిత ప్రదర్శనలను తిలకిస్తున్న డైరెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 22 : నగరంలోని న్యూఇరా పాఠశాలలో ఆదివారం మ్యాథ్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రాజెక్ట్‌లను తిలకించి పనిచేయు విధానం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైర్మన్ ఐవీ రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పీ.భూమేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 22: మండల పరిధిలోని రేజర్లలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలను ప్రముఖ ప్రవచనకర్త శ్రీమాన్ నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్యస్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మంజుభాషిని, ఒగ్గు పుష్పావతి, నాగేంద్రమ్మ, లక్ష్మీ, సావిత్రి, ప్రేమలత, మాధవి, కాసర్ల సావిత్రి, ఉమామహేశ్వరి, శ్రీను, రామారావు, భక్తులు పాల్గొన్నారు.

విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయినికి నివాళి

ఉమామహేశ్వరరావుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 22: ఇటీవల మృతిచెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు గాదె ఉమామహేశ్వరరావుకు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నివాళి అర్పించారు. ఆదివారం సత్తుపల్లిలోని ఉమామహేశ్వరరావు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటం వద్ద ఆ సంఘం నాయకులు సంతాపం తెలిపారు. రామిశెట్టి సుబ్బారావు, సాంబశివారెడ్డి, ఎ.ఎస్.ప్రకాశరావు, బోడేపూడి బాబు, వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, జే.వీ.రమణ, దొడ్డా కృష్ణయ్య, నారాయణరెడ్డి, మధుసూదన్‌రాజు ఉన్నారు.

తోట గణేష్‌కు నివాళి

సత్తుపల్లి, డిసెంబర్ 22: సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తోట గణేష్ శనివారం మృతిచెందారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో తోట గణేష్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ రవిబాబు నివాళి అర్పించారు. నాయకులు నరుకుళ్ల శ్రీనివాసరావు, చాంద్‌పాషా, పర్వతనేని వేణు, మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మహిళలకు రక్షణ కల్పించాలి

మాట్లాడుతున్న ఐద్వా కార్యదర్శి మిట్టపల్లి నాగమణి

పెనుబల్లి, డిసెంబర్ 22: మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల కమిటీ సమావేశం మాదాసు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని, హక్కుల రక్షణ కోసం ఐద్వా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధమవుతందన్నారు. సమవేశంలో ఎం.లక్ష్మి, విజయకుమారి, వసుంధర, జీ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఎర్రుపాలెం, డిసెంబర్ 22: జమలాపురం వేంకటేశ్వర స్వామి అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లా వాస్తవ్యులు, సీతామోటార్స్ అధినేత చింతా కిశోర్ అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. కొడాలి విజయలక్ష్మీదేవి, బొబ్బా కృష్ణప్రసాద్, యిమ్మిడి ఈశ్వరచంద్ర, ఎల్.వీ. నారాయణరెడ్డి, చింతా కిశోర్, వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, ఎ.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

బోనకల్లు, డిసెంబర్ 22: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి సోమవారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ బోనకల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించనున్నట్లు రైతు సంఘం అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రెండు ఇళ్లలో చోరీకి యత్నం

మామిళ్లగూడెం, డిసెంబర్ 22 : ఖమ్మం నగరంలోని రెండు ఇళ్లలో చోరీకి యత్నించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మామిళ్లగూడెం, గాయత్రి భవన్ ప్రాంతంలోని రెండు నివాసగృహాల్లో దొంగలు చోరీలకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఎలాంటి ఆస్తి చోరీకి గురికాలేదని ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ బాలకృష్ణ తెలిపారు.

ఘనంగా పీవీ రావు వర్ధంతి

ఖమ్మం, డిసెంబర్ 22 : మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతిని ఖమ్మంజిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, మాల మహానాడు గౌరవ సలహాదారుడు లింగాల రవికుమార్, ఇతర నాయకులు మాట్లాడారు. మాలల చైతన్యం కోసం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు పీవీ రావు అన్నారు. దయానంద్, సుధాకర్, కనకరాజు, దాసరి శ్రీనివాస్, లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.